వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 11 జూలై 2025

## ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజేశ్వరి ఆత్మహత్యపై విచారణకు జిల్లా కలెక్టర్ ఆదేశం

**రాజంపేట, జూలై 10 ప్రభాతవార్త**

ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డి పల్లి సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న కుమారి సూర రాజేశ్వరి(32) ఆత్మహత్య ఘటనపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని రాజంపేట సబ్ కలెక్టర్, పోలీస్ శాఖ అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఎస్ ఈ ఇచ్చిన నివేదిక ప్రకారం బాలిరెడ్డి పల్లి గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ రైల్వే కోడూరు పట్టణంలోని ఎంజీ రోడ్డు వీధిలో ఉన్న ఒక ఇంటిలో నివసిస్తున్న ప్రొద్దుటూరు మండలం కడప జిల్లాకు చెందిన కుమారి సూర్య రాజేశ్వరి గురువారం, జూలై 10 నాడు సుమారు 11 గంటల సమయంలో ఆత్మహత్యకు పాల్పడిందని పేర్కొన్నారు. ఆమెకు కొన్ని కుటుంబ సమస్యలు ఉన్నాయని తెలిపారు.ఒకే గ్రామ సచివాలయంలో 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న 377 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లలో 374 వ స్థానంలో ఉందని ఈ కారణంగానే ఇటీవల ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్వహించిన కౌన్సిలింగ్ లో ఆమెను సుండుపల్లి మండలంలోని సొంతం వారి పల్లి గ్రామపంచాయతీకి బదిలీ అయినట్లుగా పేర్కొన్నారు.ఆమె ఆత్మహత్యకు కారణాలు తెలియలేదని, పూర్తిస్థాయి నివేదిక కోసం రాజంపేట సబ్ కలెక్టర్, సంబంధిత పోలీస్ శాఖ అధికారులను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

## శెట్టిగుంట అడవుల్లో గజరాజుల సంచారం

### అటవీ మార్గాన తిరుమలకు వెళ్లకుండా నిషేధం
### భక్తులను అడ్డుకున్న పోలీసులు అటవీ అధికారులు

భక్తులకు నచ్చ చెబుతున్న అడిషనల్ ఎస్పి రామ్నాథ్ హెగ్డే

**రాజంపేట, జూలై 10 ప్రభాతవార్త**

శేషాచలం అడవుల్లో మళ్లీ గజరాజుల ఘీంకారం మొదలైంది. తిరుమలకు అటవీ మార్గం గుండా భక్తులు వెళ్లే రహదారులు ఏనుగుల గుంపులు కల్పించాయి. అటవీశాఖ అధికారులు వై. కోట ,సెట్టిగుంట అటవీ మార్గంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో ఏనుగుల గుంపులు కల్పించడంతో అప్రమత్తమయ్యారు. అటవీ బెస్ట్ క్యాంపు లలో విధులు నిర్వహిస్తున్న అటవీ సిబ్బంది ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. వెంటనే జిల్లా అటవీశాఖ అధికారి జగన్నాథ్ సింగ్, అడిషనల్ ఎస్పీ రామ్నాథ్ హెగ్డే,రైల్వే కోడూరు రేంజర్ శ్యాంసుందర్ లు సెట్టిగుంట ప్రాంతానికి చేరుకున్నారు. ప్రధాన రహదారి నుంచి సెట్టిగుంట మీదుగా తిరుమల కు వెళ్లే భక్తులకు నచ్చచెప్పారు. అటవీ మార్గంలో వెళ్ళవద్దని సూచించారు. ఏనుగుల గుంపులు ఉన్నాయని ప్రమాదమని హెచ్చరించారు. అయినా కొందరు భక్తులు వినలేదు. దీంతో పెద్ద ఎత్తున వెళ్ళవద్దని సూచించారు. ఇకనుంచి అనుమతించేది లేదని స్పష్టం రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి స్పందించి సెట్టిగుంట అటవీ మార్గము గుండా భక్తులు వెళ్ళవద్దని ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.భక్తులు గ్రామం గుండా వెళ్లకుండా చూడాలని స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులకు అధికారులు స్పష్టంగా హెచ్చరికలు జారీ చేశారు.కోడూరు మండలం శెట్టిగుంట నుండి అటవీ మార్గం ద్వారా తిరుమలకు కాలినడకన ప్రజలు వెళ్లరాదని కోరారు.ఏనుగుల సంచారం దృష్ట్యా ప్రజలకు సూచన చేస్తున్నామని పేర్కొన్నారు. ఏనుగుల దాడిలో ఇద్దరు మృతి చెందిన సంఘటన గుర్తుంచుకోవాలని ,మరోసారి పునరావృతం కాకుండా అధికారులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజనులోని రైల్వే కోడూరు మండలంలో శ్రీ వెంకటేశ్వర నేషనల్ పార్క్, బాలపల్లె, శెట్టిగుంట , కుక్కలదొడ్డి , మామండూరు నుండి తిరుమలకు వెళ్లే అటవీ మార్గం ప్రస్తుతం అడవి ఏనుగుల సంచారం చురుకుగా ఉన్న కోర్ ఫారెస్ట్ ప్రాంతం గుండా వెల్లుతున్నాయని తెలిపారు. అడవి ఏనుగుల యొక్క అనూహ్యమయిన స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా వేసవిలో నీరు, మేత వంటి వనరులు తక్కువగా ఉన్నప్పుడు, అటవీ ఏనుగుల యొక్క స్వభావం విపరీతంగా ఉంటూ ఎక్కువగా దాడులకు పాల్పడే అవకాసం ఉంటుందని హెచ్చరించారు. అందుకే పైన పేర్కొన్న ప్రాంతాల మీదుగా ఈ సమయంలో ఈ మార్గం ద్వారా యాత్రికులను తిరుమలకు ప్రయాణించడానికి అనుమతించడం వలన ప్రజా భద్రతకు తీవ్రమైన ముప్పు ఉందని అన్నారు.

## పండుగ వాతావరణంలో
# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**రాయచోటి జూలై 10 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించి విద్యార్థులో దాగి వున్న ప్రతిభను వెలికి తీసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కె.రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులుఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో (మెగా పిటిఎం 2.0) మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి చిన్నారుల ప్రార్థనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కె.రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి గజమాల వేసి, కోలాటంతో తన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని పండుగ వాతావరణంలో మధుర స్మృతిలా నిలిచిపోయేలా నిర్వహించి పిల్లలు అభివృద్ధి చెందే అంశాలను గుర్తించి ఆ మేరకు అన్ని రంగాలలో శిక్షణ ఇచ్చి తద్వారా పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మంది తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశాలలో పిల్లలకు సంబంధించి తల్లిదండ్రులుఉపాధ్యాయుల కలిసి పిల్లల అభివృద్ధి చెందడానికి సంబంధించిన అనేక విషయాలను చర్చించుకోవడం జరుగుతోందన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం చర్యలతో పాటు తల్లితండ్రులు సహకరిస్తే డ్రగ్స్ నివారణ చేయుటకు మరింత సులభతరం అవుతుందని మంత్రి అన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో తల్లిదండ్రులుఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పిటిఎం 2.0) కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల ప్రతిభను పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి పాఠ్యాంశాల ప్రగతితో పాటు, విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యం, ఆటలు, క్రీడలు లాంటి విన్యాసాలలో ప్రావీణ్యత, తోటి విద్యార్థులతో ప్రవర్తన, భావవ్యక్తీకరణ, పరస్పర సహకారం, నాయకత్వ లక్షణాలు తదితర విషయాలన్నింటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేసి విద్యార్థులను అభివృద్ధి పథంలో నడిపించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యన్నారు. పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంచే విధంగా మొక్కలను నాటే ఉద్దేశంతో పిల్లలు తల్లి పేరుతో మొక్క నాటి వాటిని సంరక్షించే విధంగా వినూత్నమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిల్లలు పాఠశాల ఆవరణంలో, పాఠశాల పరిసరాలలో, ఇంటి ఆవరణంలో మొక్కలను తల్లితండ్రుల పేరుతో నాటి వాటిని సంరక్షించాలని తద్వారా మొక్క ఎదుగుదల పర్యావరణానికి తోడ్పాటునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సుబ్రహ్మణ్యం, ఎంఈఓలు బాలాజీ నాయక్, శివారెడ్డి, సమగ్ర శిక్ష సిఎంఓ కరుణాకర్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ సాలయ్య, ప్రాథమిక పాఠశాల చైర్మన్ శ్రీమతి మల్లమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు
# బంగారు బాటలు వేయాలి

**కడప కలెక్టరేట్, జూలై 10 ప్రభాతవార్త**

దని.. అదే లక్ష్యంగా పేరెంట్, టీచర్ల సమావేశాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందని..జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం వల్లూరు ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చేరుకూరి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని.. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ అనే బృహత్తర కార్యక్రమం పిల్లల భవిష్యత్తును ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు దోహదపడతాయన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా అనేది ప్రతి ఒక్కరికి సమాన స్థాయిలో అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చేపట్టి విద్యార్థి గురించి సూక్ష్మ స్థాయిలో ఆలోచించి మంచి స్కూల్ వాతావరణం, మౌలిక వసతులలలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. పేరెంట్స్ టీచర్స్ మీట్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. ప్రణాళికా పద్ధతిలో గైడెన్స్ ఇచ్చి విద్యార్థులు అభివృద్ధి చెందేలా కృషి చేయాలనీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకి సూచించారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను, సత్ ప్రవర్తనను నేర్పించే ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందు కోసం పాఠశాల నిర్వహణ కమిటీలను పటిష్టంగా నిర్వహిస్తూ.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో పండుగ వాతావరణం లో నిర్వహించడం జరుగుతోందన్నారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తుల పూర్వపరాలను పరిశీలిస్తే.. వారి విద్యాభ్యాసం సాగించిందంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్న విషయాన్ని గుర్తు చేశారు. తల్లిదండ్రులు విద్యార్థులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిఈఓ శంషుద్దీన్, పిటిఎం స్పెషల్ ఆఫీసర్ కృష్ణ కిషోర్, ఎంఈఓలు అల్లెమ్మ, విజయా రెడ్డి ఎంపీడీవో రఘురాం, ఎమ్మార్వో శ్రీవాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సురేష్ బాబు,, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో
## తల్లితండ్రులతో ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**బద్వేల్ జూలై 10 ప్రభాతవార్త**

పండుగ వాతావరణం లో తల్లితండ్రుల తో ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం. తల్లిదండ్రులను పుష్పగుచ్చాలిచ్చి ఆహ్వానం పలికిన ప్రధాన ఉపాధ్యాయుడు షామీర్ హుస్సేన్ ఉపాధ్యాయులు నాగ పార్వతి శారదా దేవి లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్స్ పేటీఎం2.0ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుంది. అందులో భాగంగా బద్వేల్ మండలం చెన్నంపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాల నందు పండుగ వాతావరణం లో ఎస్ఎంసి సభ్యులు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు మొదట విద్యార్థి తల్లిదండ్రులకు పుష్పగుచ్చాలి ఇచ్చి ఉపాధ్యాయులు పాఠశాల వద్దకు ఆహ్వానం పలికారు. అనంతరంవిద్యార్థుల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు వేచించిప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపైప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించే లక్ష్యంలో భాగంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసరన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ బాధ్యతగా గురువులు చెప్పిన పాఠాలను ఇంటి వద్ద చదువుకునేలా ప్రత్యేకంగా చొరవ చూపాలన్నారు. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా తల్లిదండ్రులు వారితో కష్టంతో కాకుండా ఇష్టంతో చదివేలా కృషి చేసినప్పుడే రేపటి విద్యార్థులకు ఉత్సవాల భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. అనంతరం విద్యార్థులకు గుర్తుండిపోయేలా పాఠశాలలో తల్లిదండ్రుల పేరు మీద మొక్కలు నాటించారు. ప్రతిరోజు మీరు నాటిన మొక్కలకు నీరు పోసిన యెడల మన తల్లిదండ్రులకు పాదాభివందనం చేసినట్లు గుర్తుంటుంది అన్నారు. సందర్భంగా విద్యార్థులు చదువు పట్ల ఉన్న పురోగతి ని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ రాష్ట్ర ప్రభుత్వంనిర్వహించినందుకు సంతోషించా తగ్గవిషయం అని పేర్కొన్నారు. పాఠశాలలో మరింత నాణ్యతమైన విద్యను అందించేందుకు ప్రభుత్వము ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు నాగ పార్వతి శారదా దేవి లక్ష్మీ నరసయ్య ఎస్ఎం సిసభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### మా గ్రామంలో పాఠశాలను ఏర్పాటు చేస్తే విద్యార్థులను పంపిస్తాం అన్న తల్లిదండ్రులు..!

కొన్ని సంవత్సరాల క్రితం ప్రధాన రహదారిలో ఉన్న చెన్నంపల్లి ప్రైమరీ పాఠశాలను హైవే రోడ్డుని పనుల నిమిత్తం తొలగించడం వల్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో నిలదీశారు. కాలం చెల్లిన భవనంలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు వారి అభ్యర్థన మేరకే విద్యార్థులను పాఠశాలలకు పంపిస్తున్నారని ఏమైనా ప్రమాదం వాటిని ఎవరు దాని బాధ్యతలు తీసుకుంటారని వారు కార్యక్రమంలో నిలదీశారు. విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని చెన్నంపల్లి మోడల్ ప్రైమరీ స్కూలు నిర్మించకపోతే రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు విద్యార్థులను పంపించేందుకు నిరాక రానున్న రోజులలో ఇలాగే అసౌకర్యాల నడుమ నిర్వహిస్తున్న ప్రభుత్వపాఠశాలకు తమ పిల్లలను చదువుకునేందుకు పాఠశాలకు పంపించలేమని తల్లిదండ్రులు కళాఖండిగా చెప్పారు.

## మదనపల్లెలో తొలిసారి ఓపన్ హార్ట్ సర్జరీ విజయవంతం

### ఎన్టీయార్ వైద్యసేవ ద్వారా ఆపరేషన్ చేసిన వైద్యులు

**మదనపల్లెక్రైం, జూలై 10 ప్రభాతవార్త :**

రోగిని డిశ్చార్జ్ చేస్తున్న వైద్యులు

మదనపల్లెలో గుండె వైద్యనిపుణులు చంద్రశేఖర్, హేమప్రియలు తొలిసారి ఓపన్హార్జ్ సర్జరీని విజయంతంగా చేశారు. రూ.5లక్షల చేసే ఓపన్ హార్ట్ సర్జరీని ఎన్టీయార్ వైద్యసేవ ద్వారా పూర్తి ఉచితంగా చేశారు. పుంగనూరు పట్టణం తాటిమాకుల పాళెంకు చెందిన రవిచంద్ర (65) లారీడ్రైవర్గా పనిచేస్తున్నాడు. ఇతనికి ఈనెల 6వ తేది గుండెనొప్పి రావటంతో పట్టణంలోని విశ్వకిరణ్ ఆసుపత్రిలో చేరాడు. పరిశీలించిన వైద్యులు చంద్రశేఖర్ హార్జ్ సర్జరీ చేయాలని నిర్ణయించారు. దీంతో ఆదే రోజు ఎన్టీయార్ వైద్యసేవ ద్వారా డాక్టర్ హేమప్రియ, మత్తు వైద్యనిపుణులు సులేమాన్లతో కలిసి ఓపన్హార్ట్ సర్జరీ చేశారు. ఆపరేషన్ విజయవంతం కావటంతో కేవలం 4 రోజుల్లో రవిచంద్రను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ బెంగళూరు, హైదరాబాదు లాంటి పట్టణల్లో మాత్రమే చేసే ఇలాంటి ఆపరేషన్లను తాము మదనపల్లెలోనే చేయటం జరిగిందన్నారు. ఎవరైన గుండె సంబందిత వ్యాదులతో బాధపడుతుంటే తమ ఆసుపత్రికి వస్తే ఎన్టీయార్ వైద్యసేవ ద్వారా ఉచితంగా చికిత్సలు చేయటం జరుగుతుందన్నారు.

## అబద్దాలు చెప్పడంలో చంద్రబాబు డాక్టరేట్ ఇవ్వచ్చు

**పులివెందుల,జూలై 10, ప్రభాత వార్త:**

అధికారం చేపట్టాలని ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారని, ఎన్నికల సమయంలో బాబు ష్యూరిటీ అంటూ చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేను చేసేది మోసం గ్యారెంటీ అని నిరూపించాడని అబద్దాలు చెప్పడంలో చంద్రబాబు నాయుడుకి డాక్టర్ ఇవ్వచ్చని పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని స్థానిక వైయస్సార్ పార్టీ కార్యాలయ సభ భవనం నందు ఏర్పాటుచేసిన నియోజకవర్గ విస్తృతస్థాయి పార్టీ సమావేశానికి హాజరైన ఎంపీ అవినాష్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించామని కానీ చంద్రబాబు నాయుడు చెప్పిన అబద్దాల మాటలకు మభ్యపడి ప్రజలు తెదేపా నీ గెలిపించారని కానీ అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా కూడా హామీలు నెరవేర్చకుండా ప్రజలకు కుచ్చుటోపి పెట్టారన్నారు. ప్రజలంతా ఏడాది పాలనకే విసిగిపోయి జగనన్నే మేలు అనవసరంగా వేశామంటూ ప్రజలు చింతిస్తున్నారని అన్నారు. అనంతరం క్యూ ఆర్ కోడ్ ద్వారా బాబు చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కోడ్ సిస్టాన్ని ప్రారంభించారు. క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకి తెలిసేలా ప్రతి వైకాపా నాయకులు కార్యకర్తలు ముందుండి ప్రజలకు తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కక్షపూరిత పరిపాలన జరుగుతోందని కార్యకర్తలంతా సమన్వయం పాటించాలని పోలీసులను అడ్డుగా పెట్టుకుని దద్దమ్మ రాజకీయాలు చేయడం జరుగుతోందని రెండు సంవత్సరాలు ఓపిక పడితే మంచి రోజులు వస్తాయన్నారు. అనంతరం బాబు షిరిడి మోసం గ్యారెంటీ కరపత్రాలను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలోని అన్ని మండలాల యొక్క ఇన్చార్జిలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరస్పర సహకారంతో అద్భుత ఫలితాలు

**రాజంపేట, జూలై 10 ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు ,తల్లిదండ్రుల మధ్య పరస్పర సహకారం ఉంటే విద్యా వ్యవస్థలు అద్భుత ఫలితాలు సాధ్యమని టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ,హైస్కూల్లలో పేరెంట్స్ మీటింగ్లను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా రాజంపేట బాలికల హైస్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను జగన్మోహన్ రాజు రాజంపేట నియోజకవర్గం జనసేన సమన్వయకర్త ఎల్లటూరి శ్రీనివాసరాజు తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బాగు చేయడానికి మంచి ఆలోచనతో మంత్రి నారా లోకేష్ సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.ప్రచారం కంటే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని,తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంటిలో ప్రతిచిన్నారి చదువుకునేలా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలియజేసారు. అనంతరం బాలికల హైస్కూల్లో మొక్కలు నాటారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జి ఎల్లటూరి శ్రీనివాసరాజు, టిడిపి నాయకులు గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, రాజంపేట రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, జిల్లా ఉప విద్యాధికారి రఘునాథరాజు, బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**ప్రొద్దుటూరు, జులై 10, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి మూటలు ప్రభుత్వంలోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక 37వ వార్డులో నిర్వహించిన సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా లేదా అని తెలుసుకొని పరిష్కారం దిశగా ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు అధిగమిస్తూ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్నదని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు ప్రజల నుండి ప్రభుత్వం పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం సంతోషకరమన్నారు. ఏ ప్రభుత్వం అయినా తొలి సంవత్సరంలోనే ఇచ్చిన హామీలన్నీ పూర్తి స్థాయిలో అమలు చేయడం సాధ్యం కాదని, కూటమి ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, అమరావతి, పోలవరం, ఒకవైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి చేస్తోందని వివరించారు. వీటితో పాటు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వద్ది బాలుడు, వద్ది ఓబులేసు మరియు టిడిపి నాయకులు బోగా శివకళ్యాణి, గంజికుంట అంజి, సిద్దయ్య, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, బచ్చల ప్రతాప్, మీగడ చంద్రశేఖర్ రెడ్డి రసూల్ గౌస్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి విద్యతోనే గౌరవం

**పులివెందుల,జూలై 10, ప్రభాత వార్త:**

పులివెందుల పట్టణంలోని శ్రీ అరబిందో ఉన్నత పాఠశాల యందు గురువారం మెగా పిటిఎం 2.0 కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం అధ్యాపక బృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదూలుగా విచ్చేసిన హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా, తెదేపా నాయకులు ఆక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డిలు సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇచ్చే సూచనలను పాటిస్తేనే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే విషయాలను సూచనలను ఆలకించాలన్నారు. రాష్ట్ర విద్యావ్యవస్థను సమూల సంస్కరణలతో, భారతదేశ

## శాన్వీ లో మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ 2.0

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

రాజంపేటలోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ లో గురువారం ఘనంగా మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ 2.0 ని విజయవంతంగా నిర్వహించింది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల అధికారుల మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన్నూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుళ్లాయప్ప హాజరయ్యారు, ఆయన పిల్లల విద్యా ప్రయాణంలో క్రమశిక్షణ, భద్రత మరియు తల్లిదండ్రుల బాధ్యతపై తన ప్రేరణాత్మక మాటలతో అందరినీ ప్రేరేపించారు. ఆయన హాజరు సమావేశానికి అపారమైన విలువ మరియు ప్రోత్సాహాన్ని జోడించింది. ఈ కార్యక్రమానికి శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మెన్ కొండూరు శరత్ కుమార్ రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ కొండూరు శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పిల్లలను పెంచడంలో తల్లిదండ్రుల ప్రమేయం మరియు పాఠశాల సహకారం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ సీఈవో శంకర్ రాజు మాట్లాడుతూ విద్యాపరమైన నైపుణ్యం మరియు విలువ ఆధారిత విద్య పట్ల పాఠశాల యొక్క నిరంతర నిబద్ధత గురించి ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మన్నూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుళ్లాయప్ప విద్యార్థుల పురోగతి సమీక్షలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, సైబర్ భద్రత, మాదకద్రవ్యాల నివారణ, ఆరోగ్యం వంటి విషయాల గురించి వివరించారు మరియు "తల్లి పేరు మీద ఒక చెట్టును నాటండి" అనే ప్రతీకాత్మక కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా రైతులను సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ కొండూరు శరత్కుమారరాజు, సిఇఒ శంకర్‌రాజు, మానేజింగ్ డైరెక్టర్ కొండూరు భరత కుమార్ ఉపాధ్యాయులు, విధ్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాగలేశ్వరుని గట్టు వద్ద గురుపౌర్ణమి వేడుక

పెనగలూరు జులై 10 ప్రభాతవార్త

మండలంలో ఉన్నటువంటి కోమంతరాజుపురం వద్ద నాగలేశ్వరుని వద్ద భారతీయ జనతా పార్టీ పెనగలూరు మండల అధ్యక్షుడు కోనేటి రెడ్డికృష్ణ రాయల్ ఆధ్వర్యంలో నాగేలేశ్వరుని గట్టు దగ్గర శ్రీ కృష్ణ చైతన్య ఆశ్రమం చెందిన శ్రీ శ్రీ శ్రీ కృష్ణ చైతన్య భారతి స్వామి ని భారతీయ జనతా పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యకర్తలు కలిసి గురు పౌర్ణమి సందర్భంగా వారిని సన్మానించి వారి ఆశీసులు పొందడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు వ్ సురేష్ రాజు జిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు టిడిపి మండల ప్రధాన కార్యదర్శ కె కళా చంద్ర తోట నాగేశ్వరరావు రాజంపేట పట్టణ మండల అధ్యక్షుడు వివి రమణ రాజంపేట గ్రామీణ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ పెనగలూరు మండలం ఉపాధ్యక్షులు చంద్రమోహన్, వెంకటరెడ్డి, మరియు ప్రధాన కార్యదర్శులు మోహన్ యాదవ్, వెంకటరమణ మరియు కార్యదర్శులు కోనేటి శ్రీనివాసులు, చాపల తిరుపాలు, కార్యకర్తలు టి రమేష్ మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు బి సునీల్ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది

## మా రికార్డులు ఇప్పించండి

### సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నర్సింగ్ విద్యార్థులు ధర్నా

మదనపల్లెక్రైం, జూలై 10 ప్రభాతవార్త :

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థులు

శ్రీకృష్ణచైతన్య ఫార్మసి అండ్ నర్సింగ్ కళాశాలలో చదువుతున్న తమ రికార్డులను పూర్వ యాజమాన్యం దొంగలించిందని, వాటిని తమకు ఇప్పించాలంటూ కళాశాల విద్యార్థులు సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. గురువారం విద్యార్థులు సబ్‌కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వాగ్దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్వర్యంలో నిమ్మనపల్లి రోడ్డులో శ్రీ కృష్ణచైతన్య ఫార్మసి అండ్ నర్సింగ్ కళాశాలను నిర్వహిస్తున్నారు. 2004వ సంవత్సరంలో ప్రారంభమైన కళాశాలలో గత 10 ఏళ్లుగా ఘర్షణలు జరుగుతున్నాయి. గత 7 ఏళ్లుగా కళాశాలను గోపాల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డిలు అక్రమంగా నిర్వహించారని, అయితే ప్రస్థుత ప్రభుత్వంకు తమ వద్ద వున్న అధారాలు చూపటంతో కళాశాలను తామే నడిపేలా ఉత్తర్వులు తెచ్చుకొని తమ అధీనంలోకి తెచ్చుకున్నామని ప్రస్థుత కళాశాల నిర్వహకుడు క్రిష్ణారెడ్డి, శశిధర్‌లు తెలిపారు. అయితే బుధవారం గోపాల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, లోకనాగేశ్వరరెడ్డిలు అక్రమంగా కళాశాలలోకి వచ్చి విద్యార్థులకు సంబంధించిన రికార్డులను తీసుకెళ్లిపోయారన్నారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను కిందపడేసి, హార్డ్‌డిస్క్‌ను దొంగలించరన్నారు. ఈ విషయమై తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్లు ఇప్పిస్తామని సబ్‌కలెక్టర్ హామీ ఇవ్వటంతో విద్యార్థులు కళాశాలకు వెళ్లిపోయారు.

## వైకాపా పాలనలో మామిడి రైతులకు ఒరిగింది శూన్యం

మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :

వైకాపా పాలనలో మామిడి రైతులకు ఒరిగింది శూన్యమని, మామిడి రైతులకు పరామర్శ పేరిట మాజీ ముఖ్యమంత్రి జగన్ కొత్త నాటకానికి తెర తీశారని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ ఆరోపించారు. గురువారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరుజిల్లా బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ విచ్చేశారని అయితే అది పరామర్శలా కాకుండా దండయాత్రలా ఉందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, టిడిపి శ్రేణులను రోడ్లపైకి రానివ్వలేదని గుర్తు చేశారు. ఎక్కడ పడితే అక్కడ నిర్బంధించి తప్పుడు కేసులు బనాయించారని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా మామిడి ధరలు పతనమయ్యాయని కూటమి ప్రభుత్వం పొతాపూరి రకానికి రూ.4లు ప్రోత్సాహకాన్ని ఇస్తూ మామిడి రైతులకు అండగా నిలుస్తొందన్నారు. సీజన్ 80శాతం పూర్తియి పోయినా పరామర్శ పేరిట జగన్ పర్యటించడం విడ్డూరంగా ఉందన్నారు. వైకాపా పార్టీ శ్రేణుల వ్యవహారశైలి ఇలాగే ఉంటే వైకాపా పార్టీకి మళ్ళీ ప్రజలే గుణపాటం చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున, గండికోట గణేష్‌బాబు, మనోహర్‌రెడ్డి, గాదే భాస్కర్, విద్యాసాగర్, హరి, భద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యంగ హక్కులను ఎస్‌పి కాపాడాలి

మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :

మాట్లాడుతున్న సిపిఎం శ్రీనివాసులు

రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన జిల్లా ఎస్‌పి కాలరాయడమే కాకుండా నియంతలా వ్యవహరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఆరోపణలు చేశారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లె రూరల్ మండలం వేంపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న బుద్దుని కొండలో బుద్దుని తలతీసి చేతిలో పెట్టిన సంఘటనపై నిరసన దీక్షలు చేస్తున్న పిటిఎం శివప్రసాద్ అతని అనుచరులపై అక్రమ కేసులు నమోదు చేయడమే కాకుండా బెదిరింపులు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు చేపట్టిన సార్వత్రిక సమ్మెను కూడా అనుచివేయాలని ఎస్‌పి ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. జిల్లా ఎస్‌పి భూ కబ్జాలు, ఇసుకు మాఫియా, గంజాయి, కాల్‌మని వేదింపులు వంటి నేరాలపై ఉక్కుపాదం మోపి అలాంటివాటిపై నిఘాను పెంచాలని సూచించారు. రాజ్యాంగ బద్ద పదవిలో ఉన్న అధికారి రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి ప్రజలపై, ప్రజాస్వామిక వాదులపై నిర్బందాన్ని ప్రయోగించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు.

చిన్నమండెం జూలై 10 ప్రభాత వార్త:.

మండలంలోని మదనపల్లె రాయచోటి జాతీయ ప్రధాన రహదారిలో మల్లూరు క్రాస్ వద్ద గురువారం రాత్రి బైకు కారు ఢీకొన్న ఘటనలో కొత్తపల్లి గ్రామం కొత్తపల్లికి చెందిన కొండారెడ్డి (వయసు 50 సంవత్సరాలు) కి తీవ్ర రక్త గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి కాళ్లు విరిగాయి. క్షతగాత్రున్ని వెంటనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జూనియర్ కళాశాలలో పేరంట్స్ సమావేశం

నిమ్మనపల్లె, మార్చి 10 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

నిమ్మనపల్లె జూనియర్ కళాశాలలో గురువారం పేరంట్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ప్రిన్సిపాల్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిడి ఎస్ఎండి సిరాముద్దీన్, ఏఎస్ఓ జగన్నాథంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి, ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చునని తెలిపారు. విద్యార్థులు కళాశాలలో కాకుండా ఇంటిలోని పేరంట్స్ కూడా విద్యార్థి చదువుతున్నాడా లేదా అని గమనించాలని అప్పుడే విద్యార్థి ముందుకు వెలుతారన్నారు. విద్యార్థులకు సెల్‌ఫోన్‌లు ఇవ్వరాదని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రామ్‌ప్రసాద్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేరంట్స్ ఆత్మీయ సమావేశంలో సరేంద్రయాదవ్

కురబలకోట, మార్చి 10 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలం ముదివేడు గ్రామం కడపక్రాస్‌లో శ్రీస్వామి వివేకానంద ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో గురువారం పేరంట్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి, ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చునని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌లోనే కాకుండా ఇంటిలోని పేరంట్స్ కూడా విద్యార్థి చదువుతున్నాడా లేదా అని గమనించాలని అప్పుడే విద్యార్థి ముందుకు వెలుతారన్నారు. విద్యార్థులకు సెల్‌ఫోన్‌లు ఇవ్వరాదని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగయ్య, ఎస్ఐ దిలీఫ్‌కుమార్, ఎంపిపి భూదేవి, విఆర్‌ఓ పాతిమ, స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా పేరంట్స్ సమావేశం

కురబలకోట, జులై 10 ప్రభాతవార్త :

అంగళ్ళుకు సమీపంలోని గోల్డన్‌వ్యాలీ బిఈఎస్ మోడల్ హైస్కూల్‌లో గురువారం పేరంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను తీర్చదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్రతో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరమని వక్తలు అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లి కీలకపాత్ర పోసిస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాన్ని ప్రేరేపిస్తారని జీవిఐసి విద్యాసంస్థల ఛైర్మెన్ ఎన్‌వి.రమణారెడ్డి అన్నారు. కళాశాల డైరెక్టర్స్ నాగిరెడ్డి, ఎన్‌పిరావులు మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థుల అభివృద్ధి చేయడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సహకారం ఉండాలన్నారు. తల్లిదండ్రుల సూచనలు తెలిపాలన్నారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు. పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం..

కడప కార్పొరేషన్ జూలై 10 ప్రభాతవార్త:

టిడిపి ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేదని మాజీ ఎమ్మెల్యే వైసీపీ కడప జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. గురువారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో రవీంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడుస్తున్న హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. 5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ, రైతులకు భరోసా ఇవ్వలేదని విమర్శించారు. లక్ష్య 70 వేల కోట్లు అప్పులు మాత్రం చేశారని దయమెత్తారు. మామిడి రైతులను పరామర్శించడానికి మాజీ సీఎం, ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా బంగారుపాలెంకు వెళితే అనేక అంశలు పెట్టారని మండిపడ్డారు. రెండు లక్షల పైగా ఎకరాల్లో మామిడి పంట సాగు చేశారని, 90 వేలకు పైగా రైతులు నష్టపోయారని ప్రభుత్వ మాత్రం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగేంద్రారెడ్డి, పులి సునీల్ కుమార్, రామకృష్ణారెడ్డి, షఫీ, శ్రీరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ మీట్

### విద్యార్థులకు వెంకట్రామిరెడ్డి విద్యా సామాగ్రి వితరణ

పులివెందుల,జూలై10, ప్రభాత వార్త:

పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మెగా పిటిఏం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 60 వేలపైగా విద్యాసంస్థల్లో, 2 కోట్ల మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు, సమాజ భాగస్వామ్యంతో మెగా పేరెంట్స్ మీట్ ఏర్పాటుచేసి, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో ఆంధ్రప్రదేశ్ పేరును సువర్ణాక్షరాలతో లిఖింపజేస్తూ, రాష్ట్ర విద్యావ్యవస్థను సమూల సంస్కరణలతో, భారతదేశ పటంలో విద్యాంధ్రప్రదేశ్ కు ప్రత్యేక స్థానం కల్పించేలా దశా, దిశానిర్దేశం చేస్తున్న మాన్య ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అనిర్వచనీయమైనదని, వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హించాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమంలో వెంకట రామిరెడ్డి తన సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులందరికీ విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులు విద్యార్థులకు విందు భోజనం అందించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు మార్తమ్మ, విశ్రాంత మండల విద్యాశాఖాధికారి వెంకటనారాయణరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి దండ్రులు అధ్యాపకులు ఆత్మీయ సమావేశం

రామసముద్రం జులై 10 ప్రభాతవార్త

మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీ మోడల్, జడ్పీ హైస్కూల్ తూర్పు పాఠశాలల్లో గురువారం ఘనంగా మెగా పేరెంట్‌టీచర్ విజయవంతంగా నిర్వహించారు . విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల అధికారుల మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడం లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అధికారులు నాయకులు హాజరయ్యారు, ప్రిన్సిపల్ చిట్టిబాబు మాట్లాడుతూ విద్యాపరమైన నైపుణ్యం మరియు విలువ ఆధారిత విద్య పట్ల పాఠశాల యొక్క నిరంతర నిబద్ధత గురించి ప్రత్యేకంగా వివరించారు. ఎస్సై డి. రమేష్ బాబు విద్యార్థుల పురోగతి సమీక్షలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, సైబర్ భద్రత, మాదకద్రవ్యాల నివారణ, ఆరోగ్యం వంటి విషయాల గురించి వివరించారు మరియు "తల్లి పేరు మీద ఒక చెట్టును నాటండి" అనే ప్రతీకాత్మక కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిట్టిబాబు, సత్యనారాయణ, రవి,దశరథ్ రెడ్డి మెయినుదీన్,చిరంజీవి శ్రీనివాసులు, గిరిజ, వేదవతి ఉపాధ్యాయులు, విధ్యార్థిని, విధ్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి ఉన్నతమైన లక్ష్యం ఉండాలి

వేంపల్లె : జూలై 10 (ప్రభాత వార్త);

ప్రతి విద్యార్థికి లక్ష్యం అనేది ఉన్నప్పుడే భవిష్యత్తులో రాణిస్తాడని కాబట్టి చదువుకొనే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదవాలని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ రవి, కళాశాల కమిటీ చ్మైర్మన్ అబ్దుల్ గఫూర్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం జూనియర్ కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు.

## వేడుకగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

చిట్వేలి, జూలై 10, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం గురువారం చిట్వేలి హైస్కూల్ లో వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు, తరగతి వారీగా తల్లిదండ్రులను సమావేశపరిచి విద్యార్థుల సామర్థ్యాల గురించి వివరించారు. అనంతరం మహిళలకు మ్యూజికల్ ఛైర్, పురుషులకు తాడు లాగుడు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఓ.ఈశ్వరయ్య , కమిటి చైర్మన్ శివశంకర్ రాజు, పరిశీలకులు, వార్డెన్ హరిప్రసాద్,ఎ.పి.ఓ.నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి గురుపూజోత్సవము

బ్రహ్మంగారిమఠం జూలై 10, ప్రభాతవార్త:

జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి మఠం నందు గురుపరంపరాది అనాది విరాట్ స్వరూపములు శ్రీమత్ విరాట్ విశ్వకర్మ భగవానుడు, శ్రీమాతా గోవిందమాంబా సమేత జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారు, శ్రీ ఈశ్వరీమాతల ప్రత్యేక పూజలు నిర్వహించారు.మఠం పూర్వపు మఠాధిపతులు పూజ్యశ్రీ వీరబ్రహ్మయ్యాచార్యస్వాములవారు, పూజ్యశ్రీ వీరభద్రస్వాములవారిని గురుపరంపరాదిగ స్మరించుకుంటూ పూర్వపు మఠాధిపతులు పూజ్యశ్రీ వీరభద్రస్వాములవారి ధర్మపత్ని మాతృశ్రీ విజయమ్మ వీరి కుమారుడు ప్రస్తుతం మఠాధిపతులు శ్రీ వీరశివకుమారస్వాములవారు మరియు పూర్వపు మఠాధిపతులు వారి శిష్యులు గురుపూజ నిర్వహించారు. గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయని శ్రీ ఈశ్వరి దేవి మఠం కార్య నిర్వహణ అధికారి బి.వి. జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

### మఠంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

జగద్గురు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠం నందు భక్తులు శిష్యుల మధ్య గురు పౌర్ణమి పురస్కరించుకొని పూర్వపు మఠాధిపతులు 7వ తరం 11వ పీఠాధిపతులు పూజ్యశ్రీ శ్రీశ్రీశ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారికి ప్రత్యేక విశేష పూజా కార్యక్రమాలు మరియు , మధ్యాహ్నం సమయంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి మహా నైవేద్యం , మంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించిన పూర్వపు పీఠాధిపతి జేష్ఠ పుత్రుడు శ్రీ వెంకటాద్రి స్వాములవారు. గురు పౌర్ణమి సందర్భముగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠము ను ఆంధ్ర కర్ణాటక తెలంగాణ మహారాష్ట్ర తమిళనాడు చెందిన స్వామి వారి భక్తులు ఆశేష జనావళి దర్శించుకున్నారు. వీరికి ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం తీర్థ ప్రసాదాలు,ప్రత్యేక వసతులు, పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించినట్లు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు.

## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

బద్వేలు అర్బన్ ,జూలై 10, ప్రభాత వార్త

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలు ర ఉన్నత పాఠశాల, నందు గురువారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, దాతలు, పూర్వవిద్యార్థులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రారంభ కార్యక్రమ లో ఓపెన్ హౌస్ ఫోటో బూత్ ఏర్పాటు చేయబడగా, విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి స్మరణీయంగా ఫోటోలు తీసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులు తాము విద్యార్థుల తరగతుల గదుల్లో కూర్చొని ఉపాధ్యాయులతో తమ పిల్లల విద్యా అభివృద్ధి, ప్రవర్తన మరియు అవసరమైన మార్గదర్శకంపై చర్చించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల కమిటీ చైర్మన్ పోకల నరసింహారెడ్డి, బద్వేల్ తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ ఈ.వై. పద్మావతి, సెక్రటరీ జి. భారతి, హై స్కూల్ ప్లస్ ఇన్చార్జి ఈ. జకరయ్య తదితరులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## ఎర్రచందనం దుంగలతో సహా రెండు వాహనాలు స్వాధీనం

### .. ఇద్దరు నిందితులు అరెస్టు, ఒకరు పరారీ

పీలేరు జూలై 10 ప్రభాతవార్త:

ఎర్రచందనం అక్రమ రవాణాకు ఉపయోగించిన రెండు వాహనాలతో సహా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు పీలేరు అటవీ శాఖ సంచార దళ నిఘా విభాగం డి ఎఫ్ఓ గురు ప్రభాకర్ తెలిపారు. ఉన్నతాధికారులకు అందిన రహస్య సమాచారం మేరకు గురువారం తెల్లవారుజామున చిత్తూరు జిల్లా, పులిచెర్ల కల్లూరు మార్గంలోని రైల్వే బ్రిడ్జి వద్ద తాను తమ సిబ్బందితో కాపు కాసామన్నారు. ఈ సందర్భంగా టాటా ఇంస్టా లగేజ్ వాహనం, టవేరా వాహనాలను తనిఖీ చేసి, అందులోనే 8 ఎర్రచందనం దుంగలను వాహనాలతో సహా స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే తిరుపతి బొమ్మ గుంటకు చెందిన నరసింహులు, పవన్ కళ్యాణ్ అనే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. మరో నిందితుడైన మల్లికార్జున పరారీలో ఉన్నాడని తెలిపారు. పట్టుబడిన 181 కేజీల బరువు గల 8 ఎర్రచందనం దుంగలతో పాటు రెండు వాహనాల విలువ సుమారు రూ.13,68,707 ఉంటుందని అంచనా వేసినట్లు తెలియజేశారు. ఈ దాడిలో తనతో పాటు ఎఫ్ఆర్ఓ ఎస్. చంద్రశేఖర్, ఎఫ్ఎస్ఓ కె. ప్రకాష్ కుమార్, ఎఫ్.బి.ఓలు కె. ప్రతాప్, ఏ. రెడ్డి ప్రసాద్, ప్రొటెక్షన్ వాచర్లు చరణ్, దేవేంద్ర పాల్గొన్నారని తెలియజేశారు.

## తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం.

మైదుకూరు, జులై 10, ప్రభాతవార్త:

ఘనంగా మెగా తల్లిదండ్రులు, ఉప

## పాఠశాలల అభివృద్ధికి పనిచేయాలి

రామాపురం జూలై 10 ప్రభాతవార్త

పాఠశాలల అభివృద్ధికి విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తమవంతుగా పనిచేయాలని నియోజకవర్గం టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. మండలంలోని కొండవాళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం 2.0 పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి డిఇఓ సుబ్రహ్మణ్యం మండిపల్లి లక్ష్మిప్రసాద్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు తీసుకొని విధంగా 100 ఫలితాలతో సాధించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణడు మాట్లాడుతూ ఆడపిల్లల్లో బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గురించి తెలియపరచాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటి వాటికి విద్యార్థుల తల్లిదండ్రుల పేర్లు పెట్టి వీటిని నీరు పోసి రక్షణ కల్పించే పెంచే బాధ్యత విద్యార్థులకు అప్పచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జయచంద్ర టిడిపి నాయకులు సహదేవ రెడ్డి హరినాథ్‌రెడ్డి రాజారావు తెలుగు ఉపాధ్యాయసంఘం నాయకుడు రామచంద్ర ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అభ్యసన సామాగ్రి పంపిణీ

రామాపురం జూలై 10 ప్రభాతవార్త

పేద విద్యార్థులకు లైన్స్ క్లబ్ రాయచోటి సభ్యులు అభ్యాసన సామాగ్రిని పంపిణీ చేయడం సంతోష్ దాయకమైన మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు పేర్కొన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ బిరాచపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యుడు అంజన రెడ్డి ఆర్థిక సహాయంతో 36మంది విద్యార్థులకు పలకలు నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు పంపిణీ చేశారు. దాత అంజనారెడ్డి మాట్లాడుతూ ఎంఈఓ సలహాను మిగిలిన సభ్యులతో సమావేశంలో మాట్లాడి సాధ్యమైనత వరకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు రామచంద్ర లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు హరీష్ చంద్ర కార్యదర్శి షేక్ ఇందాద్ అహ్మద్ కోశాధికారి మనోహర్రాజు సభ్యుడు షంషేర్వలి గ్రామ టిడిపి నాయకులు పట్టాభి రెడ్డి శ్రీనివాసులు శివారెడ్డి సుబ్బయ్య శంకర్ పాఠశాల సిబ్బంది పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల వైపు ఒక అడుగు తల్లిదండ్రులతో ముచ్చట్లు

తొండూరు జూలై 10 ప్రభాతవార్త:

మండల పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల యందు గురుపౌర్ణమిని పురస్కరించుకొని మెగా పేరెంట్స్‌డే సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు కళాశాల ప్రాంగణం యందు ఒక సమావేశమును నిర్వహించి పిల్లల యొక్క భవిష్యత్తు రాబోయే కాలంలో వారి కార్యాచరణ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తొండూరు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శివ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారిని సరియైన మార్గంలో నడిపించుటయే ఉపాధ్యాయులు లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో శివ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్లు పక్కన పెట్టి చదువు మీద ధ్యాస పెడితే ఎంతటి కష్టాన్ని అయినా సునాయాసంగా విజయం సాధించి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుతాయిన్నారు.

## రైతుల సాధికారతకు ఏటిఏం మోడల్‌తో మరో అడుగు

చిన్నమండెం జూలై 10 ప్రభాతవార్త:

జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటమోహన్ ఆధ్వర్యంలో, చిన్నమండెం మండలంలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ వద్ద ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో ఏటీఎం మోడల్‌ను సోయింగ్ చేశారు. ఇందులో 20 సెంట్ల భూమిలో 30 రకాల సేంద్రియ విత్తనాలను రైతులు విత్తారు. ఈ కార్యక్రమానికి ఏఈఓ బ్లెస్సి, పిహెచ్‌సీ డాక్టర్ సునీత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డాక్టర్ సునీత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన కూరగాయలు ఆకుకూరలు తినడం వలన శరీరానికి పౌష్టిక ఆహారం అంది ఆరోగ్యకరంగా ఉంటామని రైతులకు వివరించారు. ఎం.టీ. శ్రీనివాస్, పద్మావతి మోడల్ మేకర్ రెడ్డయ్య వ్యాల్యూ చైన్ చంద్రశేఖర్ కమ్యూనికేషన్ వీణ ICRPs కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ సమావేశం

ముద్దనూరు.జూలై 10. ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని మండల అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ప్రవేటేతర పాఠశాలలో తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల నడవడికలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రుల బాధ్యత చాలా అవసరం అని విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. పాఠశాలలో తల్లికి వందనం ముఖ్య ఉద్దేశాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు వివరించారు. సమాజంలో నేటి తరానికి చెట్ల వలన కలిగే ఉపయోగాలను వివరించి ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని ఈ సందర్భంగా మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆత్మీయ సమావేశానికి మండల అధికారులు ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, తహసిల్దార్ అలీ ఖాన్, మరికొందరు ముఖ్య అధికారుల పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించినట్లు ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ పేర్కొన్నారు. విద్యాశాఖ తరఫున కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి కృషి చేసిన ప్రతి అధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యానికి సత్కారం

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )

బిపి శేషయ్య సంస్కృత పాఠశాల, ఎస్‌బి వీడి పాఠశాల యందు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. సంస్కృత పాఠశాల యందు జరిగిన సమావేశంలో ఎంపీడీవో జయశ్రీ, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, ఏవో శ్రీధర్ రెడ్డి, ఆర్డబ్ల్యూ సీఈ దినేష్ కుమార్, పుల్లంపేట గ్రామ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్ పార్థసారథి, భోగా వెంకట్రామయ్య, హెచ్ఎం వరదారెడ్డి, అధ్యాపక బృందము, తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు. పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పై రెండు పాఠశాల నందు బోగా వెంకట్రామయ్య కుటుంబం 47 వేల రూపాయలు నగదును పంపిణీ చేయడం జరిగినది. అనంతరం ఎంపీడీవో జయశ్రీ, సర్పంచ్ చేతుల మీదుగా మొక్కలను నాటడం జరిగినది. ఎంపీడీవో ప్రసంగిస్తూ విద్యార్థులు బాగా చదివి కష్టపడి భవిష్యత్తులో గొప్పవారు కావాలని కోరుకున్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఎంతో శ్రేయస్కరం

సుండుపల్లె, జూలై 10, ప్రభాతవార్త:

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన ఆహార పదార్థలను వాడటం ఎంతో శ్రేయస్కారం అని, మండలం లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు ప్రకృతి వ్యవసాయసిబ్బంది ద్వారా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను స్టాల్ పెట్టి అమ్మడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వవైద్యాధికార్లు డాక్టర్ దిలీఫ్ గుప్తా, డాక్టర్ ఫరీహీన మాట్లాడు తూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన కూరగాయలు, ఆకుకూరలు వాడటం వలన మన ఆరోగ్యం కాపాడు కోవచ్చునని, రసాయనిక పురుగు మందులు ఎరువులు వాడిన ఆహార పదార్థాలు తినడం వలన అనేక రోగాలు కొని తెచ్చుకొంటున్నామని, షుగర్ బి పి, అలాగే గర్భవతులకు పోషకాలు కలిగిన ఆహారం అందించవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ రవీంద్ర గౌడ్, మోడల్ మేకర్లు రామాంజనేయులు, వీర నాగయ్య, యూనిట్ ఇంచార్జ్‌లు రాంమోహన్, ఆంజనేయులు, ఐసిఆర్‌పిలు, గురులక్ష్మి, లక్ష్మి, సుమలత, రత్నమ్మ, కొండమ్మ, నిర్మల, రామచంద్ర, శివరాం, వీర నాగయ్య పాల్గొన్నారు

## సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు

సిద్ధవటం జూలై 10 ప్రభాతవార్త

ఘనంగా సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలకు హాజరై సాయి బాబా ఆశీస్సులు అందరికీ ఉండాలని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి అన్నారు. మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11వ ఏపీఎస్పీ బెటాలియన్ ఎదురుగా వెలసిన శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిద్ధవటం మండల ఎస్సై మహమ్మద్ రఫీ సాయిబాబా ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాట ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. సాయంత్రం గ్రామోత్సవము, సంధ్యాహారతి, తదుపరి పల్లకి సేవ, సేజ్ హారతి, ఆర్కెస్ట్రా వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్, ఆర్ఐ లు, యల్లారెడ్డి, నిర్వాహకులు ఆవుల రెడ్డి, సురేంద్ర, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

సిద్ధవటం జూలై 10 ప్రభాతవార్త

పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని సిద్ధవటం తహసీల్దార్ ఆకుల తిరుమలరావు పిలుపునిచ్చారు. మండలకేంద్రమైన సిద్ధవటం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మెగా పేరేంటి టీచర్స్ మీటింగ్ 2.0 సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పాఠశాలలో అన్ని వసతులను కల్పించేందుకు విద్యార్థులు హాజరు పెంచేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. మండల అభివృద్ధి అధికారి లక్ష్మీదేవి మాట్లాడుతూ మెగా పిటీఎం సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం వల్ల విద్యార్థుల్లో ఆశించిన ఫలితాలను రాబట్టవచ్చునన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు ముగ్గులు పోటీలు, తండ్రులకు టగ్ అఫ్ వార్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో ఎస్ఎంసీ చైర్మన్ నాగార్జున, లైబ్రేరియన్ లక్ష్మీ నారాయణమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లోకేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## హడావిడిగా మండల సర్వసభ్య సమావేశం

పెద్దమండెం జూలై 10 ప్రభాతవార్త

మండలంలో గురువా రం జరిగిన మండల స ర్వసభ్య సమావేశం ఆగబేగల మధ్య హడావిడిగా జరిగింది పూర్తిస్థాయిలో అధికారులకు గాని ప్రజాప్రతినిధులు కానీ సమావేశం కు హాజరు కాలేదు పూ ర్తిస్థాయిలో అధికారులకు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడంలో మండల స్థాయి అధికారులు విఫలమైనట్లు తెలుస్తోంది కేవలం నలుగురు సర్పంచులు నలుగురు ఎంపీటీసీలు అధికారులు అంతంత మాత్రమే హాజరయ్యారు. ఇంత హడావిడిగా సర్వసభ్య సమావేశం ఎందుకు నిర్వహించారో అధికారులకే తెలి యాలి వచ్చిన అధికారులు తమ శాఖల గురించి ఉన్నంతలో చెప్పుకొచ్చారు అయితే ప్రజాప్రతితులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో వివిధ శాఖల అధికారులు చేపట్టిన పనుల వివరాలు తెలియజేశారు అయితే చేపడుతున్న పనులపై ఎంతవరకు జరిగాయో జరగలేదు వాటి వివరాలను సమస్యలను ప్రశ్నించేవారు ఎంపీటీసీలు సర్పంచులు లేకపోవడంతో హడావిడిగా సమావే శాన్ని ముగించేశారు. గత ఐదు సంవత్సరాలుగా ఇలాంటి స్వల్ప సమయంలో మండల సర్వసభ్య సమావేశం ముగించడం ఏమిటో పలు అనుమానాలకు తావిస్తోంది.

## ఆటో బోల్తా ముగ్గురికి గాయాలు

ముద్దనూరు.జూలై 10. ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముద్దనూరు జమ్మలమడుగు రహదారిలోనీ జగనన్న కాలనీ సమీపంలో గురువారం ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ముగ్గురు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల వివరాల మేరకు బొందల కుంట గ్రామానికి చెందిన మునయ్య, పట్టణానికి చెందిన చింతాటి రామసుబ్బయ్య, మరో వ్యక్తి జమ్మలమడుగులోని గొర్రెల సంతకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు వివరించారు. ముగ్గురు వ్యక్తులకు స్వల్ప గాయాలు కావడంతో 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

## రీజెన్సీ నలందాలో మెగా పేరెంట్స్ ప్రోగ్రాం

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

రాజంపేట రీజెన్సీ నలందా కళాశాలలో గురువారం మెగా పేరెంట్స్ డే ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట అర్బన్ సిఐ రాజా, ఎస్ఐ వెంకటేష్ ఇతర పోలీసు సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, హెడ్‌మాస్టర్, సిఇఓ. మధురిమా, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, అధ్యాపకేతార బృందం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ మీద చక్కని ఉపన్యాసం ఇచ్చి విద్యార్థులను చైతన్యవంతం చేసారు. ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాల మీద పిల్లలకి అవగాహనా కల్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాల్యవివాహాల మీద, ఆడపిల్ల మీద అకతాయి పై ఉపన్యాసం చేసారు. హెడ్ మాస్టర్ విద్యార్థుల క్రమశిక్షణ గురించి తెలియజేసారు. అలాగే పూర్వ విద్యార్థులను వారీ తల్లిదండ్రులు ఆశీర్వాదించారు. ఈ సందర్భం లో భాగంగా సి ఐ, ఎస్. ఐ, ప్రిన్సిపాల్, హెడ్ మాస్టర్, స్టాఫ్ సిబ్బంది,తల్లిదండ్రులు, విద్యార్థులు చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు రిజెన్సీ నలంద విద్య సంస్థల అధినేత (చైర్మన్) డా.జి.యన్.నాయుడు అభినందనలు తెలియజేసారు.

## ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

పీలేరు జూలై 10 ప్రభాతవార్త :

ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారులు

స్థానిక పద్మావతి నగర్ నందు గురువారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ లో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా పీలేరు టీబీ యూనిట్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వారికి,షుగరు వ్యాధి గ్రస్తులు, టీబీ జబ్బు నయం అయిన వారికి,క్షయ వ్యాధి రోగుల సన్నిహితులు,పొగాకు వాడేవారు,మత్తు పదార్థాలు ఉపయోగించే వారు,బరువు తక్కువ ఉన్నవాళ్లు,వీరందరు కచ్చితంగా గళ్ళ పరీక్ష మరియు x-ray పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అంతే కాకుండా టీబీ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం తరపున టీబీ వ్యాధి గ్రస్తుల బ్యాంకు ఖాతాలో ప్రతీ నెల వెయ్యి రూపాయలు జమ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా ఆరు నెలల పాటు ఆరు వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. దాతలు ద్వారా టిబి రోగులకు పోషకాహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ పర్యవేక్షకులు పవన్ కుమార్, పర్యవేక్షకులు కుసుమ కుమారి, సి హెచ్ ఓ ఆయేషా,ఆరోగ్య కార్యకర్తలు ధనంజయమ్మ, విజయకుమారి, రెడ్డప్ప, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

చాపాడు. జూలై 10. ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంపీడీవో వీర కిషోర్ తెలిపారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల యందు గురువారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తద్వారా విద్యార్థులు కష్టపడి చదివి చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హితవు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు రకాల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 1 రవిశంకర్, పాఠశాల ప్రత్యేక అధికారిని బీరంనాగలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పాలిటి కల్పతరువు తల్లికి వందనం

పీలేరు జూలై 10 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని కలికిరి ఇండియన్ స్కూల్ లో జరిగిన మెగా పిటి వైసభలో ముఖ్య అతిథిగా హజరైన ప్రేముఖ కవి వేంపల్లి అబ్దుల్ ఖాదర్, తల్లికి వందనం కార్యక్రమం విద్యార్థుల పాలిటి కల్ప వృక్షమని, ఆ సొమ్మును అ తల్లి విద్యార్థి భవిష్యత్తుకోసమే వినియోగించాలని విశ్నవించారు. పాఠశాల కరస్పాండెంట్ సుజాత మాట్లాడుతూ విద్యవిద్యం రెండు కళ్ళలాంటివని విద్యకోసం ఎంత ఖర్చు చేసినా శ్రీసణ, ఏది దేశ భవిష్యత్ నిర్దేశిస్తుందని, తెలిపారు డైరెక్టర్ అదినారాయణరెడ్డి మాట్లాడుతూ తల్లి విద్యార్థికి మొదటి గురువని, అందుకే తల్లికి వంజరం అని పేరు పెట్టి విద్య కోసం ప్రభుత్వం ధనాన్ని వెచ్చిస్తూ, అభివృద్ధిని కాంక్షిస్తూశ్యదని తిలిపారు. ఈహార్యక్రమంలో షాహీనా, అనుష నాగజ్య ఆ, అష్రఫ్, అమీర్, నిలోఫర్ తోపాటు 25 మంది తల్లిదండ్రులు పాల్లొన్నారు.

## టెన్త్ ప్రతిభావంతులకు జేసీఆర్ పదివేల నజరానా

తంబళ్లపల్లె జూలై 10 ప్రభాతవార్త ః

2025లో టెన్త్ పరీక్షల్లో 500 పైగా మార్కులు సాధించిన ఐదు మంది విద్యార్థులకు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పదివేల చొప్పున హర్షద్వానాల మధ్య నజరానా ప్రకటించి వారి పై చదువుల కు పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. గురువారం జడ్పీ హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు కొనియాడారు. రాబోయే విద్యా సంవత్సరంలో 500 మార్కులకు పైగా సాధించే టెన్త్ విద్యార్థులకు 20వేలు బహుమతిగా ఇస్తానని చెప్పడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, నాయకులు జయచంద్ర రెడ్డికి జయ జయ ద్వానాల పలికారు. స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్ పాఠశాలకు డైనింగ్ హాల్, డిగ్రీ కాలేజీ, తాగునీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరగా జయచంద్రారెడ్డి స్పందించి మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఎఎస్ఐ నరసింహులు, టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, పురుషోత్తం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు ప్రజల నుండి ఊహించని స్పందన

తంబళ్లపల్లె జూలై 10 ప్రభాతవార్త ః

మండలంలో సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బ్రహ్మరథం పడుతున్నారని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి కొనియాడారు. గురువారం తంబళ్లపల్లె పంచాయతీ చేలూరి వాండ్లపల్లెలో ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల పై అవగాహనతో పాటు సమస్యల ను గుర్తించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఆయనకు మహిళలు అడుగడుగునా పూల మాలలు ,కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, పురుషోత్తం, తులసీదర్ నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేష్, క్లస్టర్ ఇన్చార్జిలు బేరి శ్రీనివాసులు, బిఎంఆర్, నరసింహులు దేరంగుల చంద్ర, భాస్కర్ నాయుడు, తరుగు శివారెడ్డి, గంగుల్ రెడ్డి, ఆనంద్, లోకేష్ రెడ్డి, వీరాంజనేయులు, సోమశేఖర్, రామలక్ష్మమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ తప్పకుండా లైసెన్సు కలిగి ఉండాలి

రామసముద్రం జులై 10 ప్రభాతవార్త

గురువారం పోలీస్‌స్టేషన ఆవరణలో ఆటో డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అతివేగంగా వాహనాలను నడపరాదని, ప్రతి ఒక్కరూ యూనిఫామ్ ధరించాలన్నారు. ఆటోలో ఎక్కిన మహిళలను మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ప్రతి ఆటోకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఆటోలకు శక్తికి మించి ఓవర్ లోడ్‌తో వెళ్లకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం సేవించి ఆటోను నడపరాదని వారికి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సీఐ. సత్యనారాయణ, ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవ్యాంధ్రను "విద్యాంధ్ర"గా మార్చడమే ధ్యేయం

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

పీలేరు జూలై 10 ప్రభాతవార్త:

విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్యా బోధన కల్పించి నవ్యాంధ్రను "విద్యాంధ్ర"గా మలచడమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పీలేరు కొత్తపల్లి రోడ్డు లోని భారతి జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువైన తరువాత రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. అంతే కాకుండా సన్న బియ్యంతో కూడిన నాణ్యమైన మధ్యాహ్న భోజనం ద్వారా విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి, తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం గత ఏడాదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మొమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జి. పుల్లారెడ్డి, ప్రిన్సిపల్ షేక్ జాఫర్, అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

## 250 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

ప్రొద్దుటూరు జూలై 10, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణం అనిబిసెంట్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ నందు చదువుతున్న 250 మంది విద్యార్థులకు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు

# విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు తల్లిదండ్రులే

**ఎడ్యుకేషన్ జూలై 10 ప్రభాతవార్త**

విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు తల్లిదండ్రులే అని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం పేరెంట్, టీచర్ల సమావేశాలను అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పేర్కొన్నారు. గురువారం కడప నగర పాలక ఉన్నత పాఠశాల (మెయిన్స్)లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆత్మీయ సమావేశ సభలో జేసీ మాట్లాడుతూ సమాజానికి సరైన చదువు ఇవ్వకపోతే అభివృద్ధికి కళ్లెం వేసినట్లే అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ప్రభుత్వం పని చేస్తుందని, విద్యార్థుల భద్రతకు పాఠశాల ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రుల బాధ్యత చాలా అవసరం అన్నారు. పాఠశాల నిర్వహణ కమిటీలను పటిష్టంగా నిర్వహిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందుకోసం పేరెంట్స్ కమిటీలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు సమన్వయంతో పనిచేసి ఆదర్శవంతంగా ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ముందుగా అత్యధిక విద్యార్థుల సంఖ్య ఉన్న కడప మున్సిపల్ (మెయిన్) హై స్కూల్‌లో పలు పాఠశాల తరగతి గదులు, పాఠశాల ఆవరణాన్ని, మోడల్ సెంట్రల్ కిచెన్‌ను జేసీ పరిశీలించారు. ప్రస్తుత విద్యా విధానం, సిలబస్, పరీక్షల నిర్వహణ మొదలైన అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలను వారు అడిగి తెలుసుకున్నారు. "ఒక చెట్టు తల్లి పేరుతో" కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు పిల్లలకు మొక్కలను అందివ్వడం జరిగింది. అనంతరం విద్యార్థులు వారి తల్లుల పేరుతో ఒక్కో మొక్కను పాఠశాల ఆవరణలో నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, కార్పొరేటర్ సూర్యనారాయణ, ఎంఇఓలు గంగిరెడ్డి, ఇర్షద్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ , హెచ్ ఎం ముబీనా రెహ్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామ పౌర్ణమి కళ్యాణం

**ఒంటిమిట్ట జూలై 10( ప్రభాతవార్త)**

రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో ఆషాడ మాస పౌర్ణమి సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు గురువారం జగదభిరాముని కి పౌర్ణమి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు కళ్యాణ వేదికను సుందరంగా ముస్తాబు చేయడం జరిగింది. శ్రీ సీతారామ ఉత్సవమూర్తులను నూతన వస్త్రాలతో, పలు రకాల కనక భూషణ పుష్ప మాలికలతో దేదీప్యమానంగా అలంకరించి కళ్యాణ వేదికపై ఆసీనులను గావించారు. అనంతరం ఆలయ అర్చకులు పాంచరాత్ర ఆగమ ప్రకారం వైష్ణవ సాంప్రదాయ పద్ధతిలో వేద మంత్ర పఠనంతో ఆలయ స్వస్తి పుణ్యా వాచనం, విశ్వక్సేన ఆరాధన, మహా గణపతి పూజ, మహా సంకల్పము, శ్రీ కోదండరామ స్వామికి నూతన యజ్ఞోపవీత ధారణ, మధుపర్కము, కంకణ ధారణ, స్వామి అమ్మవార్ల యొక్క వంశవృక్ష ప్రకరణము, లగ్నఘట్టము, మహా మాంగళ్య పూజ, కలశ పూజ, శ్రీ సూక్త ,పురుష సూక్త, లక్ష్మీ సూక్త ప్రకారంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణ ఘడియలు సమీపిస్తూ ఉండటంతో పరమ పావనమైన జగదభిరాముని కరముల స్పర్శతో లోకమాత సీతాదేవి( అయోనిజ) మెడలో భక్తిశ్రద్ధలతో అర్చకులు మాంగళ్యధారణ కావించారు. పౌర్ణమి కళ్యాణాన్ని తిలకించుటకు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి సీతారామ పౌర్ణమి కళ్యాణంలో పాల్గొని కనులారా కళ్యాణాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామనామ సంకీర్తనలతో మార్మోగింది. కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆనంద భరితులయ్యారు.

# పేద బిడ్డల చదువులకు తల్లికి వందనం ఓ వరం : ఎమ్మెల్యే

**మదనపల్లె, జులై 10 ప్రభాతవార్త :**

పేద బిడ్డల చదువుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన తల్లికి వందనం ఓ వరంలాంటిదని పేరంట్ సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి నారాలోకేష్ ఆదేశాలత మేరకు రాష్ట్రవ్యాప్తంగా నేడు నిర్వహించిన పేరంట్స్ సమావేశంలో భాగంగా మదనపల్లె పట్టణంలోని ఉర్దూహైస్కూల్, జడ్పిహైస్కూల్, వివేకానంద మున్సిపల్ హైస్కూల్, ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాల, బాపూజీ మున్సిపల్‌హైస్కూల్‌లో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇంటిలో ఎంత మంది పిల్లలు ఉంటే వారందరికి తల్లికివందనం పేరుతో డబ్బులు వారి తల్లి అకౌంట్‌ల్లోకి జమ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది అయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగులకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. అనంతరం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం పప్పిరెడ్డి గారిపల్లె, అంకిశెట్టిపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా వృద్ధులకు, దివ్యాంగులు, వితంతువులకు అధిక మొత్తంలో పెన్షన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగు తుందన్నారు. అనంతరం గురుపౌర్ణమి సందర్భంగా బైపాస్‌రోడ్డులోని సాయిబాబగుడిలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, జడ్పిహైస్కూల్ హెచ్ఎం రమణారెడ్డి, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు నీలకంఠ, మోడెం సిద్దప్ప, నవీన్‌చౌదరి, జాన్‌బాబు, జీవినాయుడు, జెసిబి వేణు, ఈశ్వర్‌నాయుడు, ఆర్ఆర్‌వీధి బాబా, సురేంద్రరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేరంట్స్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# నిరుపేదలకు వస్త్రాలు, భోజన ప్యాకెట్లు వితరణ

**బద్వేలు అర్బన్, జూలై 10 (ప్రభాతవార్త):**

బద్వేలు పట్టణంలోని వాసవి అపార్ మెంటులో నివాసముండే ముచ్చర్ల సుధాకర్ రావు, సతీమణి సుజాత, కుమారుడు ప్రవీణ్ కుమార్ జన్మదినోత్సవం పురస్కరించుకుని గురువారం సిద్దవటం రోడ్డులోని మంచినీటి చలివేంద్రం వద్ద పట్టణంలో ఉన్నటువంటి అనేకమంది నిరుపేద ప్రజలకు చీరలు, పంచెలు, టవళ్లతో పాటు భోజన వితరణ కార్యక్రమాన్ని వాసవిక్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్ధయ్య, వల్లంకొండు ధనలక్ష్మి, బండారు సురేష్ బాబు, పత్తి హరీష్, మాడపూరు వెంకటరమణల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ పుట్టిన రోజును పురస్కరించుకుని కుల, మతాలకు అతీతంగా వస్త్రాలు, అన్నదానం నిర్వహించడం సంతోషకర మన్నారు. ఈ కాలం పుట్టిన రోజు అంటే ఎంతో ఆర్భాటంగా జరుపుకునే ఈ రోజుల్లో నిరుపేదల మధ్య పుట్టిన రోజు జరుపుకుంటూ వారికి చేయూత అందించడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ముచ్చర్ల సుధాకర్ కుటుంబ సభ్యులు ధాన,ధర్మాలకు ప్రతీకగా అనేక ఆలయాలకు, ఆశ్రమాలకు చేయూత నివ్వడంలో అంతులేదని, రాబోయేరోజులలో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆ కాంక్షించారు. అనంతరం ముచ్చర్ల సుధాకర్ మాట్లాడుతూ తమ కుమారుడి జన్మదినం సందర్భంగా నిరుపేదల కు వస్త్రదానం, అన్నదానం చేయడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు.రాబోయేరోజులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో వల్లంకొండు అనిత్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## మెగా పీటీఎం 2.0

**యర్రగుంట్ల జులై 10 ప్రభాతవార్త**

గురువారం మెగా పీటీఎం 2.0 (పేరెంట్ టీచర్ మీటింగ్)ను అంగరంగ వైభవంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలందు నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా బడుల బలోపేతమే లక్ష్యంగా, సమగ్ర విద్యా వికాసం కోసం ఈ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సీఎం వస్తున్నారనో, మంత్రి వస్తున్నారనో అందరూ ఒకే పాఠశాలకు వెళితే..మీ వూరు, మీ వీధి పాంశాలలో చరిత్రలో నిలిచిపోయేలా జరిగే చదువుల పండుగకు మీరు దూరం అవుతారన్నారు. అందుకే తప్పనిసరిగా మీ పరిధిలోని పాఠశాల లో జరిగే పీటీఎంకి ఏ రాజకీయ పార్టీని ప్రతిబింబించే రంగు దుస్తులు, జెండాలు ధరించకుండా తప్పనిసరిగా హాజరు కావాలన్నా మంత్రి సూచనలు పాటించారు. గిన్నిస్ రికార్డుల్లో నమోదయ్యే ఈ మెగా పీటీఎం 2.0లో మీ అందరి భాగస్వామ్యం తప్పనిసరి. మనమంతా బడుల వైపు మరో అడుగు వేద్దాం అన్న నినాదంతో ముందుకు వెళ్లారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి ఇదొక మంచి తరుణం వారు అభివర్ణించారు. చదువుల పండగ మెగా సందర్భంగా మండల పరిధిలోని చిలంకూరు ఉషోదయ యు పి స్కూల్ మరియుఆర్టిపిపి శ్రీ సరస్వతి శిశు మందిరం స్కూల్. లలోమొక్కలను నాటడం జరిగింది ఉషోదయ యు పి స్కూల్ మరియు డాక్టర్ ఎన్విఆర్ ఆర్టిపిపి లోని శ్రీ సరస్వతీ శిశు మందిరం స్కూల్లో స్కూల్ యాజమాన్యం మరియు పూర్వ విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో మొక్కలు నాటడం జరిగింది స్కూల్ ప్రధానో ఉపాధ్యాయులు మాట్లాడుతూ మాట్లాడుతూ పిల్లలకి చదువు తోపాటు మొక్కలు పెంచడం ఆటలాడించడం ద్వారా వాళ్ళ మేధాశక్తి మెరుగు పడుతుందని తెలియజేశారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**గాలివీడు, జులై 10(ప్రభాతవార్త):**

తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నదని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో భాగంగా నూలివీడులోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల వల్ల పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థుల అభివృద్ధికి వారి క్రమశిక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇలాంటి సమావేశాలు మరిన్ని జరగాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలా చదువుతున్నారు.. వారి క్రమశిక్షణ ఎలా ఉన్నది.. వారి ప్రవర్తన ఎలా ఉన్నది.. అనే దానిపైన ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని పేర్కొన్నారు. నూలివీడు సరస్వతి స్కూల్ పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్, ఎంఈఓ నాగరాజు, పూలికుంట సర ్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్‌రియాజ్, టీడీపీ నాయకులు కుమార్‌రెడ్డి, రామమోహన్‌నాయుడు, ఉదయ్‌కుమార్, నాగేశ్వరరావు, మిటేనాయక్, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు

**పీలేరు జూలై 10 ప్రభాతవార్త;**

వాల్మీకిపురం పీలేరు కలికిరి కలకడ కేవీ పల్లి గుర్రంకొండలలో సాయిబాబా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన వాల్మీకిక్షేత్ర శ్రీ షిర్డిసాయినాథుడి ఆలయంలో గురువారం గురుపౌర్ణిమ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయంలో ఉదయం 5 గంటలకే షిర్డిసాయినాథుడి పాలరాతి విగ్రహానికి జలాభిషేకం నిర్వహించారు. తదుపరి ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో ప్రత్యేక మహా హారతులు ఇచ్చారు. తదుపరి భజనలు, వక్తలు సాయి సూక్తుల ప్రసంగాలు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయప్రాంగణం జనంతో నిండిపోయింది ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డిసాయి సేవాట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## డిపి ప్రభుత్వంలోనే విద్యకు పెద్దపీట

**లక్కిరెడ్డిపల్లి; జూలై 10, ప్రభాతవార్త**

తెలుగుదేశం ప్రభుత్వంలో విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీట వేశాడని టిడిపి మండల ఇన్చార్జి యనమల మదన్మోహన్ ఎస్సై రవీంద్రబాబు పేర్కొన్నారు. గురువారం ఏపీ మోడల్ స్కూల్లో నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశంకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 26 విద్యా సంవత్సరంలో ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్ 10 తరగతిలో ఫస్ట్ సెకండ్ థర్డ్ మార్కులు వచ్చినా విద్యార్థులకు బహుబతులు అందజేస్తామని మదన్మోహన్ హామీ ఇచ్చారు. కస్తూర్బా పాఠశాల ఏపీ మోడల్ స్కూల్ గురుకుల పాఠశాలలో ప్రహరీ గోడ సమస్యలు తక్షణమే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వర్ల రమేష్ బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యనమల మని విశ్వనాథ్ వైస్ చైర్మన్ చలపతి టిడిపి రాజంపేట పార్లమెంటు డాక్టర్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్ టిడిపి మైనార్టీ యువ నాయకుడు ఆరిఫ్ కావాలి ఆంజనేయులు వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ అధ్యాపకులు ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**ప్రొద్దుటూరు జూలై 10 ప్రభాతవార్త**

పట్టణం వసంతపేటలో వెలిసిన సాయిబాబా మందిరంలో మందిరం నిర్వాహకులు వరలక్ష్మి పుల్లారెడ్డి ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరాన్ని వివిధ రకాల పూలతో అలంకరించి దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది కన్నుల పండుగ సాయి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయాన్నే స్వామివారికి పాలాభిషేకం అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో వేలాదిమంది సాయి భక్తులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున సాయి భక్తాదులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయిబాబా మందిరాన్ని పూలతో అలంకరించడం విశేషం.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యా ప్రగతి సాధ్యం

**సంబేపల్లి జూలై 10 ప్రభాతవార్త**

పాఠశాలల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉన్నప్పుడే విద్యా ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా పంచాయతీ అధికారిని రాధమ్మ అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశము 2.0 కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు పాఠశాల వైపు అడుగులు వేసినప్పుడు సహవాసం అభ్యాసం మధ్య బంధం ఏర్పడుతుందని అన్నారు. అనంతరం తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు జిల్లా పంచాయతీ అధికారిని రాధమ్మ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం జరిగింది. తల్లి పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమం కింద మొత్తం 206 మొక్కలు విద్యార్థులు నాటారన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మత్తు పదార్థాల కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. తల్లిదండ్రులు విద్యార్థులతో పాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ఆరగించారు. ఈ కార్యక్రమాన్ని ఏఎన్ఎం ఖాజాబి ప్రత్యక్ష సాక్షిగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ, పేరెంట్ కమిటీ చైర్ పర్సన్ రెడ్డి రాణి, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఏఎస్ఐ బాదుల్లా, దాతలు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ పలకరింపు

**సుండుపల్లె, జూలై 10, ప్రభాతవార్త:**

గురువారం మండల వ్యాప్తంగా జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 అన్ని పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ బాబు మాట్లాడుతూ పిల్లల చదువు అందరి బాధ్యతగా తీసుకోవాలని విద్య నైపుణ్యం లోను విద్యార్థులు విజయం సాధించడంలో ఉపాధ్యాయులు కాదు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోని ప్రతి పిల్లవాడు చదువుతో పాటు క్రీడా కలలో నాయకత్వ లక్షణాలు అలవరచు కుంటూ వారి కలలను సహకారం చేసుకోవాలన్నారు. ఎస్సై ముత్యాల శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో తరచూ కలిసి వారి పిల్లల విద్య విషయాలపై వాకబు చేయాలని ఆయన తెలియజేశారు. రాయవరం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల అభివృద్ధి కొరకు వేములయ్య 50,000/ రూ, అదే పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు ఎం నాగరాజు నాయక్ 10,116/ రూ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎం ఈఓ 2 రవీంద్రనాయక్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గురుపౌర్ణమితో కిక్కిరిసిన ఆలయాలు

**రాజంపేట, జూలై 10 ప్రభాతవార్త**



పవిత్ర గురుపౌర్ణమి పురస్కరించుకొని సాయిబాబా ఆలయాలు క్రిక్కిరిశాయి. అందులోనూ గురువారం కావడంతో సాయిబాబా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సాయి నామస్మరణతో బాబా ఆలయాలు మార్మోగాయి. తెల్లవారుజామునుంచే బాబా ఆలయాలు ప్రత్యేక అభిషేకాలతో పూజలు ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున కాకడ హారతితో బాబాకు మేలుకొలుపు పాడారు. పూజలు ప్రారంభమై ఆ తర్వాత ప్రత్యేక అలంకరణలతో బాబా ఆలయాల్లో భక్తుల బాబా నామస్మరణ, ప్రత్యేక ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది. రాజంపేట పట్టణంలోని సాయి నగర్, రాంనగర్, కూచివారిపల్లి, డిబిఎన్‌పల్లి, గుమ్మలూరు ఆలయాలకు బాబా భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మధ్యాహ్నం అన్ని ఆలయాల్లో భక్తులకు అన్నదానం నిర్వహించారు. డిబిఎన్ పల్లె, కూచివారిపల్లె ఆలయాల్లో మధ్యాహ్నం నుంచి బాబా ఊరేగింపు కార్యక్రమం జరిగింది. కూచివారిపల్లె వీధుల్లో పల్లకి సేవ నిర్వహించారు. ఊరేగింపు వెంట మహిళా భక్తులు కోలాటంలో భక్తులను అలరించారు. అనంతరం బాబా అఖండనామస్మరణతో భక్తులు పులకించి పోయారు.

## తల్లిదండ్రులకు 500 మొక్కలు పంపిణీ

**రామాపురం జూలై 10 ప్రభాతవార్త**

ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటి వాటిని పెంచాలని శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాన్డెంట్ రేకం నారాయణ అన్నారు. మండలంలోని కసిడ్డి గారి పల్లి పంచాయతీ శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో బుధవారం ఆయన పాఠశాల ఆవరణంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు పాఠశాల ఆవరణంలో నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పాఠశాల పనిచేసే విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు మొక్కలు చొప్పున 500 మొక్కలను పంపిణీ చేసి నాటే అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే ఇటు ఉపాధ్యాయులకు అటు తల్లిదండ్రులకు మంచి గౌరవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు.

**తొండూరు జూలై10 ప్రభాతవార్త**

తొండూరు గ్రామంలోని శిరిడి సాయి బాబా దేవస్థానం నందు గురు పౌర్ణమి వేడుక సందర్భంగా ఈరోజు ఉదయం అభిషేక పూజా కార్యక్రమాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత స్వామివారికి పంచామృతాభిషేకము చేసి సాయి భజనసంఘము వారిచే భజన కార్యక్రమము నిర్వహించబడినది మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి బాబాను గ్రామోత్సవము నిర్వహించారు కార్యక్రమంలో తొండూరు గ్రామ కోలాట బృందం వారిచే కోలాటంతో వీధి వీధినా ఊరేగింపు చేయడం జరిగింది. చుట్టుపక్కల గ్రామ ప్రజలు కలిసి పెద్ద ఎత్తున బాబాను దర్శించుకున్నారు గురు పౌర్ణమి సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దత్తాత్రేయ దేవస్థానము నందు ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**స్వామి వారిని అధిక దర్శించుకున్న భక్తులు..**

**బద్వేల్ జూలై 10, ప్రభాతవార్త**

బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీ సమీపంలో వెలసియున్న అనుఘాదేవి సమేత శ్రీ దత్తాత్రేయ దేవస్థాన ము నందు గురువారం గురు పౌర్ణమి సందర్భంగా సూర్యోదయపురం నుంచి ఆలయ పురోహితులు దత్తాత్రేయునికి క్షీరాభిషేకం ప్రత్యేకంగా తెప్పించిన గంగా సరస్వతి గోదావరి పలు పుణ్య నదుల నుంచి తెప్పించిన పవిత్ర గంగాజలములతో సూర్యోదయ పూర్వము నుంచి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాలు ఆలయ అధ్యక్షులు యానాద్ రెడ్డి లక్ష్మీనరసమ్మ వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారిని పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు భక్తులు వేకువజ్వాముని ఆలయానికి చేరుకొని ఆలయ పురోహితులు దత్తాత్రేయునికి అదే విధంగా కుక్కే సుబ్రమణ్య స్వామి ది అభిషేక కార్యక్రమాల నిర్వహించారు. అభిషేక కార్యక్రమం అనంతరం స్వామివారిని వివిధ రకాల పూలతో అలంకరించి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు స్వామివారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో భక్తులుపాల్గొనిస్వామివారిని దర్శించుకుని కాయా కర్పూరం అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు.



ఆషాడ